www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023
5
చిత్తూరు

'విద్యా' కళాశాల విద్యార్థికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు నరసాపూర్ పేటలో నిర్వహించారు. ఈ పోటీల్లో చిత్తూరు విద్యా జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ చదువుతున్న వినోద్‌కుమార్ 800 మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. గోల్డ్‌మెడల్ సాధించిన వినోద్ కుమార్‌ను విద్య కళాశాల ప్రిన్సిపాల్ నవీణ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

గోల్డ్‌మెడల్ సాధించిన వినోద్‌కుమార్

అంగన్వాడీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

మ్రోగిన సమ్మె సైరన్

జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీల సమస్యలపై అంగన్వాడీ కార్యకర్తలు కన్నెరజేశారు. అనేక దఫాలు రాష్ట్ర ప్రభుత్వంతో సానుకూలంగా చర్చల విఫలం కావడంతో సమ్మె సైరన్ మ్రోగించారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ సంఘాల అంగన్వాడీ యూనియన్లు మంగళవారం నుండీ విధులు బహిష్కరించి సమ్మె సైరన్ మ్రోగించారు. జిల్లా వ్యాప్తంగా సిడిపివో, తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున అంగన్వాడీలు నిరసనకు పూనుకున్నారు. అంగన్వాడీల పోరాటానికి సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు నేతలు సంఘీభావం ప్రకటించారు.

అంగన్వాడీల సమ్మె మొదటిరోజైన మంగళవారం జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో జిల్లాలోని సిడిపివోలు, తహశీల్దార్ ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట పెద్ద సంఖ్యలో నిరసనలు వ్యక్తం చేశారు. ప్రక్క రాష్ట్రాలతో సమానంగా వేతనాలు పెంపు, పదవీ విరమణ తరువాత పెన్షన్, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలు గుర్తింపు, అర్హత కలిగిన హెల్పర్లకు వర్కర్లుగా గుర్తింపు, నాణ్యమైన సరుకుల పంపిణీ వంటి సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీ యూనియన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ప్రభుత్వం న్యాయమైన తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని యూనియన్ నేతలు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు విధులను బహిష్కరించి సమ్మెలో ఉన్నారు.

చిత్తూరు జిల్లాలో మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు 1,795, మినీఅంగన్వాడీ కేంద్రాలు 625 ఉన్నాయి. ఈసెంటర్లలో కార్యకర్తలుగా 2,033 మంది పనిచేస్తున్నారు. 1,706మంది హెల్పర్స్‌గా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సిడిపివో కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. అంగన్వాడీలు సమ్మెకు పూనుకోవడంతో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పలువురు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, చైతన్య, సురేంద్ర జిల్లా కేంద్రమైన చిత్తూరు సిడిపివో కార్యాలయం ఎదుట జరిగిన అంగన్వాడీల నిరసన కార్యక్రమంలో పాల్గొన్ని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగారాజు చిత్తూరు, జీడి నెల్లూరు, కార్వేటినగరం నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్ని మద్దతు ప్రకటించారు.

చిత్తూరు సిడిపివో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

పుంగనూరు: ఏపీలో సీఎం జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా పుంగనూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్లు మంగళవారం సమ్మె చేపట్టారు. ప్రేమ కుమారి, విజయ కుమారి, రమణమ్మ, మల్లీశ్వరి, లీలావతి, అమల, వీణ, కల్పన, చంద్రావతి, శోభిత పాల్గొన్నారు.

వి కోట: పనికి తగ్గ వేతనం ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలను మోసం చేశారని జిల్లా ఐద్వా కార్యదర్శి భువనేశ్వరి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం వి కోటలో అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంగన్వాడీలు శ్యామల, అనిత, జీవిత, సిఐటియు మండల అధ్యక్షులు గోవిందప్ప పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని ఏపీ అంగన్వాడీ టీచర్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో నేటి నుంచి సమ్మె చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వినతశ్రీకి సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

బంగారుపాళ్యం: అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సిఐటియు, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు రత్నకుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రాష్ట్ర అంగన్వాడీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపట్టారు. అంగన్వాడీలు భారతి, విమల, శశికళ, లక్ష్మీ, రాధిక పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: కార్వేటినగరం మండల సముదాయం ఆవరణంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంగరాజు, ఎఐటియుసి కోదండన్, ఐఎఫ్‌ఎయు నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు విజయ, రాధ, సౌదామణి, గుణం, హైమా, దేశమ్మ పాల్గొన్నారు.

గంగవరం: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే పోరాటాన్ని ఉధతం చేస్తామని యూనియన్ల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర పిలుపుమేరకు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పలమనేరు పట్టణంలో గల ఐసిడిఎస్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు గిరిధర్ గుప్తా, ఏఐటీయూసీ నాయకులు శాంతి, ఐఎఫ్‌టియు నాయకులు వెంకటరత్న, సమరశీల అంగన్వాడీవర్కర్స్ హెల్పర్ సీనియర్ నాయకులు సరస్వతి, విఆర్.జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం: సమస్యలను పరిష్కరించాలని మండలకేంద్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, మినీ అంగన్వాడీ టీచర్స్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్, వెల్ఫేర్ యూనియన్ సిఐటియు వారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

కుప్పం: పట్టణంలోని ఐసిడిసి కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మెను మంగళవారం ప్రారంభించారు. తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతోందని, అవసరమైతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

యాదమరిలో..

గంగవరంలో..

పుంగనూరులో..

ఎస్ఆర్‌పురంలో..

జీడీ నెల్లూరులో..

బంగారుపాళ్యంలో..

శాంతిపురంలో..

వికోటలో..

నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - సదుం: మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన పలు భవనాలకు మంగళవారం ఘనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా 15 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లు-19, ఆర్‌బికెలు 3, సచివాలయాలు 3 నూతన భవనాలను రూ.3,86,4000ల వ్యయంతో నిర్మించిన పలు భవనాలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. పుంగనూరు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి జింకా చలపతి, సదుం జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్‌చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు ధనుంజయ రెడ్డి, అమరావతి పుట్రాజ్, కోఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో వరప్రసాద్, డాక్టర్ చరణ్, ఎంఈఓ శ్రీరాములు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులు చదువుతో పాటుగా మానవహక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపల్ పి.జీవన్ జ్యోతి, జిల్లా బాలసంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, సిడిపిఓ నిర్మల, సిఐ బాలయ్యలతో కలసి పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ 1948 సంవత్సరం యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జ్ఞాపకార్థం డిసెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం ప్రతిఒక్కరికి సమానస్వేచ్ఛ సమన్యాయం జీవించే హక్కులు కల్పించిందన్నారు. మన స్వేచ్ఛ కోసం ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హక్కులతో పాటుగా మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారుమవుతామాని, మన స్వేచ్ఛతో పాటుగా ఇతరులు కూడా స్వేచ్ఛగా జీవించేలా మన ప్రవర్తన ఉండాలన్నారు. అనంతరం బాలికల సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వైఎస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, ఎస్ఐ నాగసౌజన్య ఏఎస్ఐ వల్లియమ్మ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు వర్షిణి ఎంపిక

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గ్రామస్థాయి నుండి రాష్ట్ర ఖోఖో జట్టుకు విద్యార్థిని వర్షిణి ఎంపికైనట్టు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. మంగళవారం మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షిణి (9వ తరగతి) నవంబర్ నెలలో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈనెల 12, 13, 14,15, తేదీలలో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరుగుతున్న 67వ జాతీయస్థాయి పోటీలలో రాష్ట్ర జట్టులో పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థిని వర్షిణి జాతీయస్థాయి జట్టుకు ఎంపికవ్వడం పట్ల విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పిటిలను అభినందించారు. గ్రామ యువత రాష్ట్రజట్టులో పాల్గొనడం పట్ల రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్, సర్పంచ్ రత్నయ్య గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

క్రీడా మైదానాలు సిద్ధం చేయండి

15కి ఓటర్ల క్లెయిమ్‌లు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి: ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి క్రీడాపరికరాలు క్రీడా మైదానాల సంసిద్ధతను తెలియజేయాలని, అసైన్మెంట్ భూములకు సంబంధించి విఆర్ఓ లాగిన్‌లో వచ్చిన దరఖాస్తులను మరొక్కసారి పరిశీలించాలని ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి 15వ తేదీ నాటికి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. ఇన్చార్జి కలెక్టర్ మంగళవారం ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎన్నికల అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే క్రీడాసామాగ్రి ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయని వెంటనే అప్లోడ్ చేసే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఈవోపీఆర్డీలు ఎంఈఓలు ఫిజికల్ డైరెక్టర్లు సమన్వయంగా క్రీడలు నిర్వహించు క్రీడామైదానాలను పరిశీలించి సంసిద్ధంగా ఉంచాలని అన్నారు. ఇంకా క్రీడాకారుల చేరికకు రేపటి వరకు సమయం ఉన్నందున రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డుల ఏర్పాటు ప్రక్రియ 13వతేదీ సాయంత్రం లోపల పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ పట్టాల ప్రక్రియకు సంబంధించి విఆర్ఓ లాగిన్‌లో పరిశీలనకు రావడం జరిగిందని రెండురోజుల లోపల వాటిని పరిశీలన చేసి పూర్తి చేసి పంపాలని అన్నారు. ఇందుకోసం అర్హులు అనర్హులుగా తేల్చేందుకు ఫార్ములా ఇవ్వబడిందని ఆ ఫార్ములా ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లావ్యాప్తంగా తొమ్మిదో తేదీ వరకు వచ్చిన క్లైమ్‌ల విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం 15వ తేదీ లోపల ముగించాలని వీఆర్వో స్థాయిలో 17వ తేదీకి పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 9 నుంచి వచ్చే క్లెయిమ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కలెక్టరేట్ నుంచి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, ఎస్‌డిసి భవాని, వివిధ శాఖల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

నేతన్నకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు: మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి

హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మున్సిపల్ పరిధి కొత్తపేట కామరాజనగర్, చిదంబరనగర్ ప్రాంతాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి ప్రతి గడపకు పర్యటించిన ఆమె నాలుగేళ్ళలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని నివాశితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. తమ ప్రభుత్వం అన్ని విధాలుగాను ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు.

మరమగ్గ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

ఈ ప్రాంతంలోని మరమగ్గ కార్మికుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. వీవర్స్ పెన్షన్ల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తున్నామన్నారు. తాము చేపడుతున్న అభివద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమం రికార్డు పూర్వకంగా చెప్పగలమన్నారు. ప్రతి గడపలో లభించే ఆధరణే అందుకు నిదర్శనమన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయఢంగా మోగించడం ఖాయమన్నారు. రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి, మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మున్సిపల్ పార్టీ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్లు మోహన్‌రాజ్, భూపాలన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బుక్‌లెట్స్ అదిస్తున్న మంత్రి రోజా

పక్కాగా దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన..

సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమంలో భాగంగా డిసెంబర్9వ తేదీ వరకు అందిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను పక్కాగా, వేగంగా పూర్తిచేయాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు, దరఖాస్తుతో పాటు జతచేసిన సర్టిఫికెట్లను పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న వాటిని ఆమోదించి అప్లోడ్ చేయాలన్నారు. సూపర్వైజర్ అధికారులు వారి పరిధిలోని దరఖాస్తు పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేయాలన్నారు. బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా తప్పులు లేని తుది ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. జీరో డోర్ నెంబర్లు, డబుల్ ఎంట్రీలు తదితర దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

విజయం బిజినెస్ స్కూల్‌కు జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక సుందరరాజపరంలోని విజయం బిజినెస్ స్కూల్‌ను ప్రారంభించిన మూడు సంవత్సరాలలోనే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎం.తేజసోమూర్తి తెలిపారు. విజయం బిజినెస్ స్కూల్ ప్రారంభించినప్పటి నుండీ నాణ్యతమైన విద్యావిధాన్ని అవవలంభిస్తూ ఎంబిబిఎ, ప్రపంచస్థాయి బోధన అందిస్తూ అకడమిక్, ప్లేస్‌మెంట్ ఫలితాల్లో ఆదర్శనీయమైన ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు. దీనికి గుర్తింపుగా జాతీయస్థాయి గుర్తింపు రావడం జరిగిందని పేర్కొన్నారు. బ్రిలియంట్ బిజినెస్ స్కూల్ ర్యాంకింగ్‌లో ఏ గ్రేడు స్థాయిని పొందిన్నట్లు తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారిలో మేనేజ్‌మెంట్ విద్య పట్ల స్పష్టమైన అవగాహన కల్పిస్తూ తిరుగులేని ఆవిష్కరణలు ప్రోత్సహించడం వంటి సిద్ధాంతాలను అచరించడం వలనే ఈ స్థాయి గుర్తింపు సొంతం చేసుకున్నామని, విజయం బిజినెస్ స్కూల్ జాతీయ స్థాయి అత్యత్తుమ విద్యా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రిన్సిపాల్ జయంత్, ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ శేషగిరిరావు, అధ్యాపుకులు శ్రీనివాస్, కవితలను అభినందించారు.

జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్‌ను అందుకుంటున్న తేజోమూర్తి

ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - రామకుప్పం: రానున్న సార్వత్రిక ఎన్నికలకు వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై ప్రజలకు, ఎన్నికల సిబ్బంది అవగాహన కల్పించాలని రామకుప్పం తహశీల్దార్ మురళి సూచించారు. మండలంలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు అధికార యంత్రాంగం చేపడుతుందన్నారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో విలేకర్లు, బిఎల్‌వోల ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. చూపుడు వేలుతో ఓటు వేసే విధానం ప్రతిష్ఠాత్మకంగా వివరించి తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ అమర్నాథ్, వీఆర్‌ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును బాధ్యత వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కార్వేటినగరం: ఓటు హక్కును ప్రతిఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఆర్‌ఐ రెడ్డప్ప తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో తహశీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు వీవీఏ మిషన్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ మాట్లాడుతూ గతంలో ఏ గుర్తుకు ఓటు వేసేవాళ్ళు తమకు తెలిసేది, ఇప్పుడు ఆధునాతన మిషన్ల ద్వారా ఓటు వేయడం వల్ల మనం ఏ గుర్తుకు ఓటు వేశామో వెంటనే స్లిప్ ద్వారా తెలుస్తుందని, అలాగే ప్రింట్ కూడా వస్తుందన్నారు. ఓటు విధానంలో ఏలాంటి అపోహలు వద్దని ప్రతిఒక్కరూ ధైర్యంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నెలరోజుల పాటు ప్రతి పంచాయతీలోను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఏ గోవిందస్వామి, వీఆర్వోలు శంకర్, క్రిష్ణయ్య, చిరంజీవి, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు సక్రమంగా చేయాలి

ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్ కుమార్

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: ఓటర్ల నమోదు సక్రమంగా చేపట్టాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ మాట్లాడుతూ బిఎల్వోలు గ్రామంలో ఎన్నికల కేంద్రాల్లో విధులు చేపట్టాలని గ్రామ నివాసి అని నిర్ధారణ అయిన తర్వాత ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పథకం తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్, ఎంఈఓ ఆంజనేయులుశెట్టి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా నాడు- నేడు పథకం ద్వారా ప్రభుత్వ స్కూల్లో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఎంఈఓ ఆంజనేయులుశెట్టి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోజుకొక మెనూ ద్వారా సమగ్ర పౌష్టికాహారం అందిస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా స్కూల్ యూనిఫామ్ షూలు అందిస్తున్నారని చెప్పారు.

'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని చప్పిడిపల్లి సచివాలయం పరిధి మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయని, అర్హులైన పేదలందరూ లబ్ధి పొందారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆదరించి మళ్లీ సిఎం అయ్యేలా ఆదరించాలని కోరారు. జెడ్‌పిటిసి కేశవులు, జెసిఎస్ కన్వీనర్ కార్తిక్, ఆర్‌టి మండల వైస్‌ప్రెసిడెంట్ రామరాజు, వైఎస్ ఎంపిపి జయకుమార్, సర్పంచ్ విజయ ప్రకాష్ పాల్గొన్నారు.

చేతివృతుల పై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: చేతివృత్తుల శిక్షణతోనే మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ట్రాయ్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ వెంకటపతి అన్నారు. పాలసముద్రం మండలం క్రిష్ణజిమ్మాపురానికి చెందిన రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ ప్రధాన కార్యదర్శి పాపులూరి చిట్టిబాబు ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు మండలం కోటాగరం పంచాయతీ ఎట్టేరి గ్రామంలో పలువురు మహిళలకు కొబ్బరి పీచుతో దారాలు, మ్యాట్ తయారీల శిక్షణను ట్రాయ్ ఎస్ఆర్ఓ తనిఖీ చేశారు. శిక్షణ అధికారులు పద్మావతి, సురేష్, సత్యరూప, బేబీ, మహిళలు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపుకు విశేష స్పందన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ఏం కొత్తూరు గ్రామం తీర్థం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న గ్రామస్తులు 158 మంది హెల్త్ క్యాంపుకు హాజరై వైద్యం చేయించుకున్నారు. వైద్యులు హెల్త్ క్యాంపుకు విచ్చేసిన వారికి బిపి, షుగర్ టెస్టులు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. మరికొంత మందిని మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రులకు స్కానింగ్ ఎక్స్‌రే కొరకు రేఫర్ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ చంద్రమౌళి, డాక్టర్ అరుణ కుమార్, సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బేకరీలు, హోటల్స్‌లో తనిఖీలు

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లిలో హోటళ్లు, చికెన్ సెంటర్లు బేకరీషాపులలో పంచాయతీ ఆరోగ్య సిబ్బంది మంగళవారం తనిఖీలు నిర్వహించారు. హోటళ్లలో తినుబండారాలు తయారు చేసే వ్యవహారంలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించరాదని యజమానులకు సూచించారు. అదేవిధంగా పారిశుధాన్ని తప్పకుండా పాటించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎవరైనా చట్టాలను నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. పలు హోటళ్లలో పారిశుధ్య లోపం ఉన్నందున వారికి త్వరలో నోటీసులు ఇస్తామని తెలిపారు. తనిఖీల్లో స్థానిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని పూజ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సూపర్వైజర్ బహుదిన్, ఏఎన్ఎం లతా, ఆశాలు పాల్గొన్నారు.

'కళా ఉత్సవ్' పోటీల్లో జిల్లా స్థాయి విజేతలు

ప్రజాశక్తి- కార్వేటినగరం : జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ (తిరుపతి డీఈవో) డాక్టర్ శేఖర్ మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్.గోపిక (జడ్పీహెచ్‌ఎస్ బాలికలు పుత్తూరు) బాలికల నాట్యం, కే.ఉపేష్ (జడ్పీహెచ్‌ఎస్ పచ్చికాపల్లం) జానపద జానపద నత్యం బాలురు, ఎస్.మేఘన (జడ్పీహెచ్‌ఎస్ బాలికలు పుత్తూరు) ద్వితీయ బాలికలు, పీ.జ్యోతీష్ (ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లి) త్రిమితీయ చిత్రణ బాలురు, ఎన్.జస్వంత్ (జడ్పిహెచ్‌ఎస్. పిళ్లారిపట్టు) త్రిమితీయ చిత్రణ బాలురు, జీ.పావని (ఏపీమోడల్ పాఠశాల కమ్మనపల్లి) త్రిమితీయ చిత్రణ బాలికలు. బీ.హేమలత (ఏపీమోడల్ పాఠశాల కమ్మనపల్లి) ఏకపాత్రాభినయం బాలికలు, ఏ.చరణ్ తేజ (జడ్పీహెచ్‌ఎస్ పచ్చికాపల్లం) ఏకపాత్రాభినయం బాలురు, వీ.లోహిత కిరణ్మయి (పిడీ హైస్కూల్ తిరుచానూరు) గాత్ర సంగీతం సాంప్రదాయం బాలికలు, ఏ.మౌనిష జడ్పీహెచ్‌ఎస్ పిళ్లారిపట్టు)గాత్ర సంగీతం జానపదం బాలికలు, సీ.జీవన చంద్ర (జడ్పీహెచ్‌ఎస్ పచ్చికాపల్లం) గాత్ర సంగీతం జానపదం బాలురు, సీ.మాధురి (ప్రభుత్వ బాలికల హెచ్‌ఎస్ తిరుపతి) వాద్య సంగీతం, మెలోడీ బాలికలు, ఎం.దనుష్కోటీ (జడ్పీహెచ్‌ఎస్ పిళ్లారిపట్లు) వాద్య సంగీత, మెలోడీ బాలురు, కే.యశ్రీ (వేదవ్యాస విద్యానికేతన్, పుత్తూరు) నాట్యం సాంప్రదాయం బాలికలు, జిల్లా స్థాయిలో ఎంపికైనారు. వీరు ఈ నెల 14,15 తేదీలలో విజయవాడలోని మురళీ రిసార్ట్స్.. నిడమనూరు, పోరంకి వద్ద హాజరు కావాలన్నారు. రాష్ట్ర పోటీలలో ఎంపికైన వారికి జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కళా ఉత్సవ్‌లో సత్తాచాటిన ఏపి మెడల్ స్కూల్

బైరెడ్డిపల్లి: కార్వేటినగరంలో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో బైరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలలో పావని ప్రథమ స్థానం, రోల్‌ప్లేలో హేమలత ప్రథమస్థానం, ఫోక్ సాంగ్స్‌లో హేమలత ద్వితీయ స్థానం, చిత్రలేఖనంలో కార్తిక్, మనోజ్ ద్వితీయ స్థానం, సంధ్య ఫోక్ డాన్స్‌లో తతీయ స్థానం దక్కించుకుని సత్తా చాటారు. ప్రథమస్థానం పొందిన విద్యార్థులు ఈనెల 14,15 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ అనిత పేర్కొన్నారు.

'కళా ఉత్సవ్'లో బైరెడ్డిపల్లి విద్యార్థులు

మహిళా సంఘాలకు వెన్నుదన్నుగా 'ఎస్‌బిఐ'

జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి- శాంతిపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) స్వయం సహాయక సంఘాల మహిళలకు అండగా నిలుస్తుందని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి జనరల్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన శాంతిపురం, రామకుప్పం మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఐదు కోట్ల రూపాయల చెక్కును అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ బ్యాంకూ ఇవ్వని విధంగా రూ.20 లక్షల రుణాన్ని 80పైసలు వడ్డీతో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించనున్నట్లు తెలిపారు. దీనికి ఎటువంటి ప్రాసెసింగ్ డాక్యుమెంటేషన్ చార్జీలు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. శాంతిపురం జడ్పిటిసి ఎస్.శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎస్‌బిఐ వెన్నుదన్నుగా నిలచి వారి కుటుంబాలకు అండగా ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం శాంతిపురం, రామకుప్పం, మండలాల మహిళా సంఘాలకు చెందిన రూ.ఐదు కోట్ల చెక్కును జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు చేతుల మీదుగా జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ అందించారు. రీజినల్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది రుణ గ్రహీతలుగా మారకుండా సకాలంలో రుణాలు చెల్లించి తద్వారా జీవితాల్లో వెలుగులు నింపుకునేందుకు కషిచేయాలని సూచించారు. డిఆర్డిఏ మేనేజర్ నాగేశ్వరరావు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాసులు, ఏపిఎంలు గ్రీటా, పార్వతి, ఎస్‌బిఐ బ్యాంక్ శాఖల మేనేజర్లు హరి, అశోక్, రాజశేఖర్, ఫణీంద్ర, రాఘవేంద్ర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీ జిల్లా సమన్వయకర్తగా లోకేష్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆమ్‌ఆద్మీ పార్టీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా సమన్వయకర్తగా లోకేష్ రెడ్డిని నియమించినట్లు ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శీరా రమేష్ తెలిపారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆమ్‌ఆద్మీ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీలో ఉంటూ వైసీపీ అవినీతిని భరించలేక ఆమ్‌ఆద్మీ పార్టీలో చేరిన చంద్రగిరి చెందిన లోకేష్‌రెడ్డిని జిల్లా సమన్వయకర్తగా నియమించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం లోకేష్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచలపతి, నాయకులు నగేష్, శేఖర్, విక్రమ్ రెడ్డి, బాల నరసింహులు పాల్గొన్నారు.

స్థలాన్ని కబ్జా చేశారని మహిళ ఆవేదన

ప్రజాశక్తి- గంగవరం: ప్రభుత్వం తనకు కేటాయించిన స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి తనపైనే దౌర్జన్యం చేస్తున్నారని ఓ మహిళా విలేకర్ల సమక్షంలో ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన నడిపన్న భార్య రుక్మమ్మకు ప్రభుత్వం మూడు సెంట్లు భూమిని కేటాయించి పట్టా ఇచ్చినట్లు తెలిపారు. అందులో కొంత భాగంలో ఇల్లు కట్టుకొని మిగతా ఖాళీగా ఉండేదని, దీంతో అదే గ్రామానికి చెందిన కొందరు ఆ ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారని, ఈ విషయమై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపింది. జిల్లా అధికారులకు సైతం స్పందన కార్యక్రమంలో అర్జీ కూడా ఇవ్వడం జరిగిందని కానీ ఎవరూ తనకు న్యాయం చేయడం లేదని వాపోయింది. ప్రస్తుతం కొంతమంది తన స్థలంలో బండలు నాటి తనపైనే దౌర్జన్యం చేసి దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని మొరపెట్టుకుంది. అధికారులు స్పందించి తన భూమిని తన ఇప్పించాలని కోరింది.

'ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు..'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇల్లు కట్టుకోన్వికుండా అడ్డుకుంటున్నారంటూ యాదమరి మండలం ఎర్రజేను గ్రామానికి చెందిన భారతి మీడియాను ఆశ్రయించింది. మంగళవానం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతి మాట్లాడుతూ తన తల్లి పద్మావతి ఎర్రచేనుపల్లిలో గ్రామర్థం భూమిలో చిన్నపాటి గుడిసె వేసుకొని 25సంవత్సరాలుగా ఉంటుందని అయితే ఇటీవల గుడిసెను తీసివేసి సీట్లు వేసేందుకు ప్రయత్నిస్తే వేణుగోపాల్‌రెడ్డి అడ్డుకొని ఇల్లు నిర్మించు కోనివ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రెవెన్యూ అధికారుల దష్టికి పోలీసులు దష్టికి తీసుకువెళ్లినా న్యాయం జరగలేదన్నారు. 25సంవత్సరాలుగా మా ఆధీనంలో ఉన్న గ్రామనర్తం భూమిలో ఇల్లు నిర్మించుకునేలా జిల్లా కలెక్టర్పై అధికారులు కల్పించుకొని న్యాయం చేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం : హెల్త్‌ఆఫీసర్

మాట్లాడుతున్న హెల్త్ ఆఫీసర్ లోకేష్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోకేష్ తెలిపారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం మునస్వామి నాయుడు పార్కులో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లోకేష్ పాల్గొని మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాతపూర్వకంగా తమ దష్టికి తేవడం జరిగిందని, ఈ సమస్యలపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి- పుంగనూరు: ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాలని కౌన్సిలర్ పూల త్యాగరాజు అన్నారు. ప్యాలెస్‌లోని మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్నం భోజన తయారీని మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం నిబంధనల మేరకు మెనూ పాటించాలని కోరారు. పాఠశాలకు మధ్యాహ్నం భోజనం పథకం కొరకు అవసరమైన పాత్రలను ప్రభుత్వం అందజేసిందని వాటిని పాఠశాలకు 38కేజీల బరువు గల పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మెన్ ఆవుల అమరేంద్ర, హెచ్‌ఎం మంజుల, పాఠశాల కమిటీ వైస్‌ఛైర్మెన్ చాంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

అక్రమ మద్యం స్వాధీనం - మహిళ అరెస్ట్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని మహిళ అరెస్ట్ చేసినట్టు చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని బండ్లదొడ్డి పంచాయతీ సామచేను మిట్ట గ్రామానికి చెందిన ఇంద్రమ్మ తమిళనాడు మద్యం కలిగి ఉండడంపై ఆమెని అదుపులోకి తీసుకుని విచారించగా గ్రామంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు నేర అంగీకరించింది. దీనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు కేసుదర్యాప్తు చేపడుతున్నట్టు సిఐ తెలిపారు. ఈదాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ట్రైనీ ఏఈఎస్ శ్రీరామ్, ఎస్ఐ మోహన్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ కష్ణయ్య, సుబ్రహ్మణ్యం గౌడ్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, వెంకటేష్, మమత, చంద్రకళ, మోహన్ రెవెన్యూ సిబ్బంది సరస్వతి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని దేవదొడ్డి- దాసర్లపల్లి జాతీయ రహదారిలో రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు గాను కాంక్రీట్ తెచ్చే లారీ తీర్థం గ్రామసమీపంలో అతివేగంగా రావడంతో రోడ్డ పక్కన వెళుతున్న మహిళ నాగవేణి (30)ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగవేణి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 ద్వారా బైరెడ్డిపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం పిఈఎస్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలు ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్వేటినగరం ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్‌పురం మండలంలోని నెళవాయి గ్రామం వద్ద చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారిపై కార్వేటినగరం ఎస్ఈబీ ఇన్స్పెక్టర్ భాస్కర్ బందం తనిఖీలు నిర్వహించారు. ఎస్ఈబీ ఇన్స్పెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని నెళవాయి గ్రామం వద్ద నాటు సారా, డ్రగ్స్, మద్యం, మత్తు పదార్థాలు లాంటి అసాంఘిక కార్యక్రమం పాల్పడుతుంటారని అనుమానంతో వాహనాలను తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కేసులతో భయపెట్టలేరు: టిడిపి

ప్రజాశక్తి - రామకుప్పం: వైసీపీ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమకేసులతో తమ పార్టీ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని టీడీపీ రామకుప్పం మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలిపిన ఘటనపై వారిపై పోలీసులు నమోదు చేసిన కేసుల్లో మంగళవారం వారు 41 నోటీసులు అందుకున్నారు. ఈసందర్భంగా వారు పోలీసుస్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలనతో ప్రజావిశ్వాసం కోల్పోయిన వైసీపీ పాలకులు అక్రమ కేసులతో టీడీపీ శ్రేణులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడరనీ.... రెట్టించిన ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం కోసం తాము మరింత ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో నేతలు విజయకుమార్ రెడ్డి, మంజునాథ్, మురళి పాల్గొన్నారు.

యు డైస్ ప్లస్‌పై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: యు డైస్ ప్లస్‌పై అవగాహన పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్స్, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూ డైస్ ప్లస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ యూ డైస్ ప్లస్ సర్వే ప్రకారం పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు మంజూరు చేయబడుతుందని, పాఠశాలకు నిర్ణయించిన దానిపై నమోద ప్రక్రియ చేపట్టాలన్నారు. ఎంఈఓ2 రమేష్ బాబు, ప్రాధానోపాధ్యాయులు డేటా ఆపరేటర్, ఎంఐఎస్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలపై మళ్లీ విచారణ జరిపిస్తాం: అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలందరికీ తప్పక న్యాయం చేస్తామని మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని టెర్రకోట కాలనీ, గంటావూరు (పార్ట్) అగరబత్తికాలనీ, గొబ్బిళ్ళ కోటూరు గ్రామాలలో ఇంటింటికీ తెలుగుదేశం, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గంటాఊరు కాలనీలో పలువురు లబ్ధిదారులు తాము అర్హులైనప్పటికీ పింఛన్లు, ఇంటి స్థలాలు లేవని అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా న్యాయం జరగలేదని వాపోయారు. మరికొంత మంది తమకు పట్టాలు అందించి స్థలాలు చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారులు, నాయకుల చుట్టూ తిరగలేక విసిపోయామన్నారు. వీటన్నింటిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు భవిష్యత్తులో న్యాయం చేసేందుకు కషి చేస్తామన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చిన వెంటనే గంటాఊరు కాలనీలో ఇంటి పట్టాల విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని అనర్హులైన వారు మోసపూరితమైన వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన హితవు పలికారు. మాజీ ఏఎంసి ఛైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు ఆర్‌బికే.కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, చాంద్‌బాష, ఖాజా, గ్యాస్ నాగరాజు, మదన్, శ్రీధర్, మురళి, అబ్దుల్లా, బాబాజాన్, సుబ్బనాగయ్య, చెంగప్ప, వీరప్ప, జనసేన నాయకులు పసుపులేటి దిలీప్, అరుణ్ కుమార్, నాగరాజు, శివ, రమేష్, శీనా పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివధి అన్నది చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీ, కష్ణనగర్ కాలనీ గ్రామంలో ఇంటింటికీ టిడిపి మ్యానిఫెస్టో కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గతంలో టీడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివద్ధి పథకాలను ఇంటింటా వివరించారు. అందుకే రానున్న ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసి చంద్రబాబును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం, గడ్డురూ సతీష్, చంద్రయ్య, రాజబాబు, కిరణ్‌కుమార్, వెంకట్రామణ, ప్రేమ్ సాగర్, గిరిబాబు, గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని కురివికుప్పం పంచాయతీ, అడపాల బైలు, పాతగుంట పంచాయతీ బందరులపల్లి గ్రామాల్లో జనం కోసం జనసేన (భవిష్యత్తు గ్యారెంటీ) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ సారధ్యంలో ప్రతి ఇంటికీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, ఇప్పుడున్న పథకాల కంటే మేలైన సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మిగతా ఐదు మండలాలతో పాటు వెదురుకుప్పం మండలాన్ని తలమానికంగా చేస్తామన్నారు. 41 బూత్‌లో ఉన్న 41 గ్రామాలను మొదటి సంవత్సరంలోని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.325 of 2022

Canara Bank, Chittoor-II Branch, Rep., by its Senior Manager. ..Plaintiff
-Versus
Om Sakthi Mahila Mandali, Santhapet, Chittoor rep., by its Leaders and others .. Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 3 TO 9 AND 11

1.G.Keerthi (2nd Leader) D/o Gopi, D.No.6-775, Pillayar Koil Street, Santhapet, Chittoor.
2.H.Pavithra W/o G.Hemanth Kumar, D.No.6-565,Ellama Street, Santhapet,Chittoor.
3.N.Neeraja W/o V.Naveen Kumar, D.No. 13-115/B, Eswaran Gudi Street, Chittoor
4.Asha W/o Kumar Singh, D.No. 13-115/A, Eguva Chambadi Street, Chittoor.
5.Gajalakshmi W/o N.Venkatesh, D.No. 13-115/B, Eguva Chambadi Street, Chittoor.
6.T.M.Saranya D/o T.Murali, D.No.5-243, Bazaar Street, Santhapet,Chittoor.
7.E.Padma Wlo E.Amarnatha Reddy, D.No.6-717, Gandla Street, Santhapet, Chittoor.
8.B.Renuka W/o B.Raja, D.No.2-68, Old Velkuru village, G.D.Nellore Mandal, Chittoor District.

Madams

Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to 22.12.2023 for your appearance. If you have got any objection you may appear on 22.12.2023 at 10.30 A.M. either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

Sd/-M.SUBRAMANYAM REDDY
Advocate for Plaintiff
Place: Chittoor Date:11-12-2023

IN THE COURT OF SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.P. NO. 8 OF 2021

BETWEEN:
T. Sudhakar Reddy ....Petitioner
And
K. Eswari and others ....Respondents

NOTICE TO THE RESPONDENT No. 11:

R11: C. Obul Reddy,
S/o Gangi Reddy, residing at #36, 1st cross, Ayyappa Nagar, Devasandra main road, K.R.Puram, Bangalore 560036.
Now residing at Boppalamadugu Village, Tirumalaiahpalle Post, Vedurukuppam Mandal, Chittoor District.

Please take notice that the petitioner filed Insolvency Petition against you and others before above Hon'ble court and the above I.P. is posted to 27/02/2024 for your appearance. So, please take notice by way of publication and to be attend on 27/02/2024 at 10.30A.M. before the above Hon'ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of this Hon'ble court.

Sd/- N. MURUGESHAN REDDY
ADVOCATE, PUTTUR.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A. NO. 490 OF 2021
O.S. NO. 693 OF 2021

Between:
G. Narasimhulu ....Plaintiff
And:
1. A.Nanda Kumar
2. A. Lokanadhan
3. A.Chinnikrishna .... Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT NO.3 / RESPONDENT NO.3

To.
A. Chinnikrishna, S/o. A. Lokanadha,
aged about 25 years, Hindus,
residing at 24-269, Sathyanarayanapuram,
Chittoor City and District.

The above suit has been filed by the plaintiff for permnaent injuction against you in the above court. The case was posted to 13.01.2024 for your apperance. Therefore you are hereby requested to appear before the above said Hon'ble Court either inperson or through advocate at about 10:30a.m. on 13.01.2024. Failing which the case will be decided by setting you as expartee.

V. JAYA KUMAR
Advocate, Chittoor